క్లుప్తంగా

మంత్రి కోమటిరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు

నాగారం : మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి జన్మదినం సందర్భంగా గురువారం మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ జిల్లా నాయకుడు జాజుల వీరయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు హైదరాబాద్‌లో ఆయనను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల సోషల్ మీడియా కో–ఆర్డినేటర్ కొలిపాక సాయి, ఎన్ఎస్‌యూఐ మండల కోఆర్డినేటర్ కొమ్ము నరేష్, ఆకారపు కృష్ణ, చేను ఉమేష్, ఎలుక శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం



అన్నదానం చేస్తున్న దాతలు

చివ్వెంల : సూర్యాపేట పట్టణానికి చెందిన దాచేపల్లి గణేష్ జర్మనిలో ఉన్నత విద్యకు వెళ్తున్న సందర్భంగా కుడకుడ గ్రామంలోని శ్రీ అన్నపూర్ణ వృద్ధులు, దివ్యాంగుల అనాథాశ్రమంలో గురువారం అన్నదానం నిర్వహించారు. పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హోప్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు దైద వెంకన్న, దాచేపల్లి లక్ష్మి, దాచేపల్లి మణికంఠ, ఆశ్రమ నిర్వాహకురాలు దేవరకొండ వనజ, భాస్కర్, స్వీటి తదితరులు పాల్గొన్నారు.

కృష్ణమూర్తికి సంతాపం

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ జిల్లా నాయకుడు మొరిశెట్టి ఉపేందర్ తండ్రి కృష్ణమూర్తి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. దీంతో గురువారం బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్ రావు, రాష్ట్ర పర్యాటక రంగ అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి వేర్వేరుగా కృష్ణమూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో పలువురు నాయకులు ఉన్నారు.

లక్ష్మీనర్సింహస్వామి కల్యాణం

ఆత్మకూర్(ఎస్) : మండల పరిధిలోని కందగట్ల గ్రామంలో శ్రీలక్ష్మీ నర్సింహస్వామి కల్యాణాన్ని గురువారం వైభవంగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామి వారిని ఊరేగించారు. వైదిక పూజల అనంతరం కల్యాణం జరిపారు. అన్నదానం ఏర్పాటు చేశారు.

రూ.13,500 ఆర్థికసాయం



ఆర్థికసాయం అందజేస్తున్న నాయకులు

అర్వపల్లి : తిమ్మాపురం గ్రామానికి చెందిన బొడ్డు జానకిరాములు అనారోగ్యంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో వైద్యం కోసం ఎమ్మెల్యే మందుల సామేల్ సహకారంతో కాంగ్రెస్ నాయకులు గురువారం అతడికి రూ.13,500 ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ బొడ్డు వెంకన్న, రత్నం లక్ష్మాజి, కొంతం కరుణాకర్‌రెడ్డి, గుడిపల్లి మధుసూదన్‌రెడ్డి, బొడ్డు వెంకటనర్సు, జీడి కిష్టయ్య, బొడ్డు యల్లయ్య, కందుకూరి మహేష్, బింగి బాలరాజు, జీడి మల్లయ్య, రమేష్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

మానాపురం నైట్‌హాల్ట్ బస్ సర్వీస్ పునరుద్ధరణ

అర్వపల్లి : సూర్యాపేట ఆర్టీసీ డిపో నుంచి తుంగతుర్తి మండలం మానాపురం గ్రామానికి ఎట్టకేలకు బస్సు సర్వీస్‌ను పునరుద్ధరించారు. కొంతకాలం నుంచి ఈ బస్సు సర్వీస్‌ను రద్దు చేయడంతో వివిధ గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అయి తే ప్రజల ఇబ్బందులను గుర్తించిన అధికారులు తిరిగి బస్సును పునరుద్ధరించారు. ఈ బస్సు ప్రతి రోజు మధ్యాహ్నం ఒంటిగంటకు సూర్యాపేటలో బయలుదేరి రెండు ట్రిప్పులు తిరుగుతుంది. రాత్రి 7.30 గంటలకు సూర్యాపేట నుంచి బయలుదేరి అర్వపల్లి, వెలుగుపల్లి, తుంగతుర్తి మీదుగా మానా పురం వెళ్లి అక్కడ నైట్ హాల్ట్ చేసి తిరిగి ఉదయం 5 గంటలకు అక్కడి నుంచి బయలుదేరి ఇదే మార్గం గుండా సూర్యాపేటకు వెళ్తుంది. ప్రయాణికుల వినతి మేరకు ఈ బస్సును పునరుద్ధరించామని డిపో మేనేజర్ సురేందర్, సీఐ సైదులు కోరారు.

ప్రైవేటు పాఠశాలల తనిఖీ

నేరేడుచర్ల : మున్సిపాలిటీలోని శ్రీఅంజలి స్కూల్, పినాకిల్ స్కూళ్లను ఎంపీడీఓ సోమసుందర్‌రెడ్డి గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో మౌలిక వసతులు, బస్సుల ఫిట్‌నెస్, ఫీజుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి చత్రునాయక్, ప్రధానోపాధ్యాయులు అలక సైదిరెడ్డి, ఎస్‌కె మధార్, ఉపాధ్యాయులు నాగ ప్రసాద్, శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.



రికార్డులు పరిశీలిస్తున్న ఎంపీడీఓ

సొంత భవనాలకు మోక్షమెప్పుడో..

- అంగన్‌వాడీ భవనాల నిర్మాణానికి రూ.10లక్షల జెడ్పీ నిధులు మంజూరు
- ఎన్నికల కోడ్ ముగియగానే పనులు చేయిస్తామంటున్న అధికారులు



లోయపల్లిలో శిథిలమైన గ్రామపంచాయతీ భవనంలో నడిపిస్తున్న అంగన్‌వాడీ కేంద్రం



జాజిరెడ్డిగూడెంలో అద్దె భవనంలో కొనసాగుతున్న అంగన్‌వాడీ కేంద్రం

అర్వపల్లి : గత ప్రభుత్వ హయాంలో శాసనసభ ఎన్నికలకు ముందు జాజిరెడ్డిగూడెం మండలంలో రెండు అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాల నిర్మాణం కోసం నిధులు మంజూరయ్యాయి. అయితే అప్పట్లో వెంటనే పనులు ప్రారంభం కావాల్సి ఉండగా వివిధ కారణాలతో ఆలస్యమైంది. ఆ తర్వాత అసెంబ్లీ, లోక్‌సభ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్‌ల మూలంగా పనులు ప్రారంభం కాలేదు. ఈ ఎన్నికల కోడ్ ముగిశాకనైనా పనులు ప్రారంభించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

రెండు గ్రామాల్లో భవనాల నిర్మాణానికి నిధులు..

జాజిరెడ్డిగూడెం మండలంలోని లోయపల్లి, జాజిరెడ్డిగూడెంలలో అంగన్‌వాడీలకు సొంత భవనాల నిర్మాణం కోసం నిధులు మంజూరయ్యాయి. జిల్లా పరిషత్(జెడ్పీ) నిధుల ద్వారా రూ.10లక్షలు మంజూరయ్యాయి. ఒక్కో అంగన్‌వాడీకి రూ.5లక్షలతో భవనాల నిర్మాణం చేపట్టాల్సి ఉంది. లోయపల్లిలో భవనం లేక శిథిలమైన గ్రామపంచాయతీ కార్యాలయ భవనంలో తాత్కాలికంగా అంగన్‌వాడీ కేంద్రాన్ని నడిపిస్తున్నారు. అలాగే జాజిరెడ్డిగూడెంలో మొదటి అంగన్‌వాడీ కేంద్రాన్ని అద్దె భవనంలో కొనసాగిస్తున్నారు. ఈ భవనంలో కనీస వసతులు కరువయ్యాయి. అద్దె భవనానికి నెలనెలా అద్దె డబ్బులు కూడా మంజూరు కావడం లేదు. వెంటనే ఆయా గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాలను నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

అగ్రిమెంట్ పూర్తయింది



లోయపల్లిలో అసెంబ్లీ ఎన్నికలకు ముందు అంగన్‌వాడీ కేంద్రానికి సొంతం భవనం నిర్మించుటకు జెడ్పీ నిధుల ద్వారా రూ.5లక్షలు మంజూరయ్యాయి. అధికారులు భవన నిర్మాణానికి సంబంధించి తన పేరున ఇటీవల అగ్రిమెంట్ కూడా చేశారు. ఎన్నికల కోడ్ ముగియగానే పనులు ప్రారంభిస్తా.

– వల్లపు గంగయ్య, మాజీ సర్పంచ్, లోయపల్లి

ఎన్నికల కోడ్ ముగియగానే పనులు



ఎన్నికల కోడ్ మూలంగా కొన్ని నెలల నుంచి భవనాల నిర్మాణ పనులకు ఆటంకం ఏర్పడింది. కోడ్ అయిపోగానే వెంటనే రెండు గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాల నిర్మాణం చేపడతాం. జెడ్పీ నిధుల ద్వారా రూ.10లక్షలు మంజూరయ్యాయి.

– అశోక్, పీఆర్ ఏఈ

ఘనంగా చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలు



ఆత్మకూరులో వేడుకల్లో పాల్గొన్న భక్తులు

ఆత్మకూర్ (ఎస్) : మండల కేంద్రంలో శ్రీభూగోదా సమేత చెన్నకేశవస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం గరుడ ముద్ద కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యాజ్ఞికులు కారంపూడి అనంతాచార్యస్వామి ఆధ్వర్యంలో ఉదయం నుంచి ప్రత్యేక పూజలు జరిపారు. ప్రాతఃఆరాధన, ద్వార తోరణపూజ, కుంభారాధన, బలిహరణ, గరుడహోమం, ధ్వజారోహణం, గరుడ ముద్ద, ఆరగింపు, తీర్థప్రసాద గోష్టి నిర్వహించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సాయంత్రం 6.30గంటలకు నిత్యహోమం నిర్వహించారు. అనంతరం స్వామి అమ్మవార్ల తిరుకల్యాణోత్సవానికి ఏర్పాట్లు చేశారు.

శ్రీసుదర్శన లక్ష్మీనర్సింహస్వామి హోమం

చివ్వెంల : ఉండ్రుగొండ శివారులోని శ్రీలక్ష్మీ నర్సింహస్వామి ఆలయంలో వైశాఖ మాస పౌర్ణమి సందర్భంగా శ్రీ సుదర్శన సహిత లక్ష్మీనర్సింహస్వామి హోమాన్ని గురువారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితులు శ్రీమాన్ క్రిష్ణమాచార్యులు, శ్రీమాన్ కిరణ్ కుమారాచార్యులు మంత్రోచ్ఛరణతో హోమం జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు చకిలం క్రిష్ణకుమార్, బందకవి క్రిష్ణమోహన్, కట్టకోల మధుసూదన్‌రావు, డాక్టర్ ఎ.రామయ్య, యలగబోయిన శ్రీరాములు, పాండురంగారావు తదితరులు పాల్గొన్నారు.



హోమం నిర్వహిస్తున్న వేదపండితులు

వైభవంగా తిరుకల్యాణోత్సవం



స్వామివారి కల్యాణోత్సవానికి హాజరైన భక్తులు



స్వామివారి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

భానుపురి : సూర్యాపేట పట్టణంలోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారి తిరుకల్యాణోత్సవాన్ని గురువారం రాత్రి వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం నుంచి ద్వారతోరణ, ధ్వజకుంభ ఆరాధనలు, మూలమంత్ర హోమం, పూర్ణాహుతి చేపట్టారు. సాయంత్రం శ్రీవిష్ణు సహస్రనామస్త్రోత పారాయణం, పూర్ణాహుతి నిర్వహించారు. అనంతరం రాత్రి 8గంటల సమయంలో శ్రీ వేంకటేశ్వరస్వామి తిరుకల్యాణోత్సవాన్ని ఆలయ అర్చకులు వైభవంగా జరిపించారు. కార్యక్రమంలో అర్చకులు, ఆండాళ్‌గోష్టి భక్త బృందం పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

మద్దిరాల : సీజనల్ వ్యాధుల పట్ల పశుకాపరులు అప్రమత్తంగా ఉండాలని మండల పశువైద్యాధికారి అసిఫా అన్నారు. గురువారం గోరెంట్ల, పోలుమల్ల గ్రామాల్లో గేదెలకు శ్వాసకోశ వ్యాధి నివారణ, గొర్రెలకు చిటుకు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ నెల 24న మద్దిరాల, 25న ముకుందాపురం, 27న చిన్ననెమిల, 28న రెడ్డిగూడెం, 29న గుమ్మడవెల్లి, 30న కుక్కడం గ్రామాల్లో ఈ వాక్సిన్లు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది ప్రమీలా, గోపాల మిత్ర లింగమూర్తి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాల నియంత్రణపై అవగాహన



మాట్లాడుతున్న ఎస్ఐ సత్యనారాయణ

తిరుమలగిరి : తిరుమలగిరి మండలం భోక్యానాయక్ తండాలో పోలీస్ కళా బృందం ఆధ్వర్యంలో గురువారం రాత్రి సైబర్ నేరాల నియంత్రణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ సత్యనారాయణ మాట్లాడారు. మహిళలు, విద్యార్థులు సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. సోషల్ మీడియాలో అభ్యంతరకరమైన పోస్టులు పెట్టొదని తెలిపారు. ఓటీపీ వివరాలు, ఏటీఎం కార్డు వివరాలను ఇతరులకు తెలుపవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ హేమచంద్ర పిళ్లై, కళా బృందం ఇన్‌చార్జ్ మల్లయ్య, గోపి, కృష్ణ, చారి, గురులింగం పాల్గొన్నారు.

మొదటి ప్రాధాన్యత ఓటెయ్యాలి



భానుపురి : ఓటు అభ్యర్థిస్తున్న పటేల్ రమేష్‌రెడ్డి

భానుపురి : ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రశ్నించే తీన్మార్ మల్లన్నను నల్లగొండ–వరంగల్–ఖమ్మం పట్టభద్రుల కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. గురువారం ఉదయం పట్టణంలోని మినీట్యాంక్, ఎస్వీ డిగ్రీ కళాశాల, పబ్లిక్ క్లబ్‌లో పట్టభద్రులను ఓటు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ వెలుగు వెంకన్న, షఫీ ఉల్లా, ఊర రామ్మూర్తి యాదవ్, నాయకులు నేరెళ్ల మధు, వల్దాస్ దేవేందర్, నిమ్మల వెంకన్న, గాయం కరుణాకర్ రెడ్డి, తండు శ్రీనువాస్ పాల్గొన్నారు.



అర్వపల్లి : రమేష్‌రెడ్డితో ఆలయ నిర్వాహకులు

పటేల్ రమేష్‌రెడ్డికి ఆహ్వానం

అర్వపల్లి : తిమ్మాపురంలోని సూర్యక్షేత్రం ఆవరణలో ఉన్న కార్యసిద్ధి వీరహనుమాన్ దేవాలయంలో వచ్చే నెల 1న జరుగనున్న హనుమాన్ జయంతి ఉత్సవాలకు హాజరుకావాలని కోరుతూ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గురువారం రాష్ట్ర పర్యాటక సంస్థ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డిని కలిసి ఆహ్వానపత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో సూర్యక్షేత్ర వ్యవస్థాపకుడు, సౌర ఆరాధకుడు జనార్దన్‌స్వామి, గణపురం నరేష్, దేవరశెట్టి వెంకటేశ్వర్లు, గుండా శేఖర్, గుండా హరినాథ్, గుండా ప్రభాకర్, గుండా యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులో జీలుగ విత్తనాలు

అర్వపల్లి : తిమ్మాపురం పీఏసీఎస్‌లో రైతులకు జీలుగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని సంఘం చైర్మన్ మారిపెద్ది మంగమ్మ, సీఈఓ ఊర సత్యనారాయణ తెలిపారు. గురువారం విలేకరులతో మాట్లాడారు. 33 బస్తాల జీలుగ విత్తనాలు వచ్చాయని తెలిపారు. ఈ విత్తనాలను సబ్సిడీపై ఇస్తున్నామని, కావాల్సిన రైతులు తీసుకెళ్లాలని కోరారు.

ఆదర్శనీయుడు సత్యనారాయణ



నివాళులర్పిస్తున్న న్యూడెమోక్రసీ నాయకులు

నూతనకల్ : చిన్నతనం నుంచే కమ్యూనిస్టు ఉద్యమ భావాలు పెంపొందించుకొని లెక్చరర్‌గా సమాజానికి సేవలు అందించిన గునగంటి సత్యనారాయణ ఆదర్శనీయుడని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ సభ్యుడు పెద్దింటి రంగారెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని గునగంటి సత్యనారాయణ విజ్ఞాన కేంద్రంలో వర్ధంతిని నిర్వహించారు. సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి సుంకిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మల్లయ్య, జటంగి వీరమల్లు, బిక్కి ప్రవీణ్, మున్నా అశోక్, మండడి భూపాల్‌రెడ్డి, గడ్డం శ్రీను, పెద్దింటి అశోక్ రెడ్డి, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిస్టు ఉద్యమాలకు తీరనిలోటు



నివాళులర్పిస్తున్న మల్లు లక్ష్మి, తదితరులు

భానుపురి : ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, సీపీఎం సీనియర్ నాయకుడు పెన్నా అనంతరామ శర్మ మృతి కమ్యూనిస్టు ఉద్యమాలకు తీరని లోటని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి అన్నారు. గురువారం పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడారు. నీతికి నిజాయితీకి మారుపేరుగా అనంతరామ శర్మ జీవించాడని తెలిపారు. పార్టీకి మార్గదర్శిగా, ఆచరణ వాదిగా పని చేశారని చెప్పారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలోనూ కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. సూర్యాపేట, కోదాడ నియోజకవర్గాలకు పార్టీ గైడ్‌గా ఉంటూ పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సంతాప సభలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, మట్టిపల్లి సైదులు, వెంకటేశ్వరరావు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి, నాయకులు దండా వెంకట్‌రెడ్డి, ఎల్గూరి గోవింద్, శేఖర్, నరసింహారావు, శ్రీకాంత్, కొప్పుల రజిత, నరసయ్య, ములకలపల్లి రాములు, రాంబాబు, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపు కోసం ప్రచారం



మద్దిరాల : ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

మద్దిరాల : ఈ నెల 27న జరిగే వరంగల్–ఖమ్మ–నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి రాకేష్‌రెడ్డిని గెలిపించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎస్.ఏ.రజాక్ అన్నారు. గురువారం జి.కొత్తపల్లి, చిన్ననెమిల, మామిళ్లమడవ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బెజ్జంకి శ్రీరాంరెడ్డి, మాజీ సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి, వడ్డాణం మధుసూదన్, రావుల వెంకన్న, సుంచు అవిలయ్య, తాజా మాజీ సర్పంచ్ సూరారపు గౌతమిరాజు, సాహెబ్‌భాషణ్ తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : పట్టభద్రుల ఎమ్మెల్సీ బీఆర్ఎస్ అభ్యర్థి రాకేష్‌రెడ్డిని గెలిపించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. గురువారం అన్నారం, గొట్టిపర్తి, దేవునిగుట్టతండా, గానుగుబండ గ్రామాల్లో ప్రచారం నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో గుండగాని రాములుగౌడ్, దొంగరి శ్రీనివాస్, తునికి సాయిలు, దేవదాసు పాల్గొన్నారు.

నాగారం : నల్లగొండ–ఖమ్మం–వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి రాకేష్‌రెడ్డికి పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య కోరారు. గురువారం మండల కేంద్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గుండగాని అంబయ్యగౌడ్, యారాల రాంరెడ్డి, దోమల బాలమల్లు, ఈదుల కిరణ్‌కుమార్, ఈరేటి అంజి, కూరం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ అభ్యర్థిని గెలిపించాలి

తిరుమలగిరి : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డిని గెలిపించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కడియం రామచంద్రయ్య కోరారు. గురువారం తిరుమలగిరి మండలంలోని వివిధ గ్రామాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు కె.ఎస్.రత్నం, కాప రవికుమార్, బంగారు స్వామి పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనుల పరిశీలన



ఉపాధి పనులను పరిశీలిస్తున్న డీఆర్‌డీఓ

పెన్‌పహాడ్ : ఉపాధి హామీ కూలీలు పనులను సద్వినియోగం చేసుకోవాలని డీఆర్‌డీఓ మధుసూదన రాజు అన్నారు. మండల పరిధిలోని లింగాల గ్రామంలోని నీటికుంట చెరువులో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. నీటి కుంటల ద్వారా భూగర్భ జలాలు వృద్ధి చెందుతాయని తెలిపారు. హరిత హారంలో మొక్కలు నాటేందుకు సంబంధిత శాఖ అధికారులు ప్రణాళికలు తయారు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రావు, ఏపీఓ రవి, ఈసీ మహేష్, పంచాయతీ కార్యదర్శి రమేష్, టీఏ వెంకటేశ్వర్లు, ఫీల్డ్ అసిస్టెంట్ నిర్మల, కూలీలు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ శ్రేణులకు పార్టీ అండ



చెక్కును అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే కిషోర్



టాకిర్యా చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కిషోర్

అర్వపల్లి : బీఆర్ఎస్ శ్రేణులకు పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. మండల పరిధిలోని బొల్లంపల్లి గ్రామానికి చెందిన పాల్వాయి శివకుమార్ ఇటీవల ప్రమాదవశాత్తు మరణించారు. అయితే మృతుడు బీఆర్ఎస్ క్రియాశీలక సభ్యుడు కావడంతో పార్టీ నుంచి బీమా కింద మంజూరైన రూ. 2లక్షల చెక్కును మృతుడి కుటుంబ సభ్యురాలు అంజమ్మకు గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గోసుల విజయ్, పలువురు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

టాకిర్యా కుటుంబీకులకు పరామర్శ

నాణ్యతండా గ్రామ పంచాయతీ ఆవాసం పూర్యానాయక్‌తండాకు చెందిన బీఆర్ఎస్‌వీ మండల అధ్యక్షుడు కేలోతు రవీందర్‌నాయక్ తండ్రి కేలోతు టాకిర్యా ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. దీంతో మృతుడి కుటుంబాన్ని బుధవారం రాత్రి తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా టాకిర్యా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, మంచాల నర్సయ్య, గాదరి వెంకన్న, బీఆర్ఎస్ నాయకులు, గిరిజనులు పాల్గొన్నారు.

ఘనంగా బుద్ధుడి జయంతి వేడుకలు



బుద్ధుడి జయంతి వేడుకల్లో పాల్గొన్న నాయకులు

అర్వపల్లి : మండల పరిధిలోని తిమ్మాపురంలో దిబుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ తిమ్మాపురం (బీఎస్‌టీ) ఆధ్వర్యంలో గురువారం బుద్ధ జయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బుద్ధుడి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ బొడ్డు వెంకన్న, చామకూరి నర్సయ్య, దడిపల్లి వెంకట్, కునుకుంట్ల సైదులు, బొడ్డు సోమరాజు, దాసరి శ్రీను, చెరుకుపల్లి లక్ష్మణ్, జీడి వెంకన్న, సైదులు, బొడ్డు వెంకటనర్సు, బొడ్డు రమేష్, సీహెచ్.ప్రకాంత్, బి.ప్రశాంత్, బి.సైదులు, సీహెచ్.గోపి, బి.నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

నాగారం : బిక్కేరువాగు నుంచి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్ఐ పి.వెంకట్‌రెడ్డి తెలిపారు. గురువారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. నాగారం మండలం పేరబోయినగూడెం సమీపంలోని బిక్కేరువాగు నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను గ్రామ శివారులో పట్టుకున్నట్లు తెలిపారు. ఆయనతో పాటు పోలీసు సిబ్బంది ఉన్నారు.

విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ

కోదాడరూరల్ : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని పీసీసీ సభ్యుడు చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి అన్నారు. కోదాడ పట్టణంలోని బాలురు ఉన్నత పాఠశాల మైదానంలో ఏర్పాటు చేసిన ఉచిత వాలీబాల్ సమ్మర్ క్యాంపులో విద్యార్థులకు జిల్లా బ్యాడ్మింటన్ కోచ్ ప్రకాష్‌నారాయణ అందజేసిన దుస్తులను గురువారం ఆయన పంపిణీ చేసి మాట్లాడారు. విద్యార్థులు క్రీడల్లో జిల్లా, రాష్ట్ర స్థాయిలో రాణించాలని అన్నారు. పిల్లలు తమకు ఇష్టమైన రంగాల్లో రాణించేందుకు తల్లిదండ్రులు ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోచ్ జూలురు వీరభద్రం, లంకెల నిరంజన్‌రెడ్డి, మహా సిమెంట్ ఎస్టేట్ మేనేజర్ చెరకుఅశోక్, విష్ణు, శ్రీను, రంగా, ఖలీద్, రాఘవ తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



ఆర్థికసాయం అందజేస్తున్న రామచంద్రయ్య

నాగారం : వీహెచ్‌పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి గడ్డం కాశీం సోదరి, డి.కొత్తపల్లి గ్రామానికి చెందిన చింతల చెరువు సైదమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. ఈ సందర్భంగా బీజేపీ మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కడియం రామచంద్రయ్యలు గురువారం మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గడ్డం పెద్ద సోమయ్య, సీహెచ్ స్వామి, గడ్డం వెంకన్న, గడ్డం సోమేష్ పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రం పరిశీలన

నడిగూడెం : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ గురువారం సందర్శించారు. కేంద్రంలో మౌలిక వసతులు పరిశీలించారు. ఆయన వెంట తహసీల్దార్ కార్యాలయం సిబ్బంది వీరబాబు, బీఎల్ఓ కొండలమ్మ ఉన్నారు.



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఆర్డీఓ

అన్నమాచార్య జయంతి

గరిడేపల్లి : గరిడేపల్లి మండల కేంద్రంలోని శివాలయంలో ఉన్న శ్రీలక్ష్మీనరసింహస్వామి మందిరంలో గురువారం అన్నమాచార్య జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు తొలి వాగ్గేయకారుడు అన్నమాచార్యులను స్మరించుకున్నారు. అన్నమాచార్యులు రచించిన గేయాలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అన్నం వెంకట్రామయ్య, కొంపెల్లి తారకరామం, శ్రీరామ కవచం సుబ్రహ్మణ్యశాస్త్రి, రెంటా సతీష్, తదితరులు పాల్గొన్నారు.